
ప్రజాశక్తి

శనివారం 9 డిసెంబర్ 2023



రాష్ట్ర స్థాయి క్రీడలకు గిరిజన విద్యార్థి ఎంపిక



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన శ్యామ్‌సుందర్

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

మండలంలోని కొత్తగూడ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మండంగి శ్యాం సుందర్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. నవంబర్ 21న నెల్లిమర్లలో జరిగిన స్కూల్ గేమ్స్ అండర్ 14 బాలుర విభాగం జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభ శ్యామసుందర్ కనబరిచాడు. ఈ మేరకు ఈనెల 10 నుంచి 12 వరకు నంద్యాలలో జరుగు రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటాడని పిడి మాధవరావు తెలిపారు.



మొలకెత్తిన వరిపంటను చూపుతున్న రైతు

రైతు కంట కన్నీరు... ఆదుకోవాలని వేడుకోలు

- మొలకెత్తిన ధాన్యం
- ఇంకా నీళ్లలోనే పంట

ప్రజాశక్తి - సీతానగరం

ఇటీవల సంభవించిన మిచౌంగ్ తుపాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు వరిచేలు నీట మునగాయి. దీంతో ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీటిపాలవ్వడంతో రైతులు కన్నీరు మున్నీరై రోధిస్తున్నారు. గత మూడు రోజులుగా కురిసిన వర్షాలు కారణంగా పొలాల్లో ఉన్న పంటతో పాటు ముందుగా కోసిన వరి కుప్పలు కూడా తడిచిముద్దయ్యాయి. మండలంలోని బూర్జ, లచ్చయ్యపేట, అంటిపేట, రెడ్డి వాని వలస, చినబోగిలి, కాసాపేట గ్రామాల్లో వరి పంటకు నష్టం వాటిల్లింది. కోత కోయకుండా ఉన్న భూముల్లో వరిసెలు నెలకొరిగాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎకరానికి రూ.20వేలు వరకు పెట్టుబడులు పెట్టి చేతికొచ్చిన సమయంలో తుపాను రూపంలో వచ్చి ముంచేసిందని రైతులు దిగులు చెందుతున్నారు. పంట నష్టాలను అధికారులు అంచనా వేసి ఆదుకోవాలని కోరుతున్నారు. ఈ మేరకు తహశీల్దార్ ఎంవి రమణ, ఎఒ ఎస్.అవినాష్ ఆధ్వర్యంలో తుపాను అంచనాలు వేయడానికి ముంపు గ్రామాలను పర్యటించారు. అందులో 15 హెక్టార్లలో 61 మంది రైతులకు నష్టం వాటిల్లుతుందని ప్రాథమిక అంచనా వేసినట్లు తెలిపారు. అయితే ఎక్కువ ముంపునకు గురైనందున పంట పొలాల నుంచి నీటిని తొలగించి, ఉప్పు ద్రావణాన్ని వరిశేలపై పిచికారి చేస్తే ధాన్యానికి ఎటువంటి నష్టం జరగదని ఆయన సూచించారు. నష్టం అంచనాలను జిల్లా అధికారులకు నివేదించినట్లు ఆయన తెలిపారు.

నాయకులు పరిశీలన

మండలంలోని పంట నష్టపోయిన గ్రామాల్లో ఇప్పటికే సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి లక్ష్మినాయుడు, సిపిఎం మండల కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావు, నాయకులు అప్పారావు అంటిపేట, రెడ్డివానివలస గ్రామాలు పర్యటించారు. పంట ముంపునకు గురైన పొలాలను పరిశీలించారు. అలాగే టిడిపి పార్వతీపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బోనెల విజయ్‌చంద్ర, మండల అధ్యక్ష, కార్యదర్శులు కె.తిరుపతిరావు, ఆర్.వేణుగోపాలనాయుడు, తదితరులు కామన్నదొరవలసలో ముంపునకు గురైన గ్రామాల్లో పర్యటించారు. నష్టం అంచనా వేసి తక్షణమే రైతులను ఆదుకోవాలని రైతులు కోరారు.

తుపాన్ వెళ్లింది... నష్టం మిగిలింది

పార్వతీపురం రూరల్ : మిచౌంగ్ తుపానుకు నాలుగు రోజుల పాటు రైతులు చిగురుటాకులలో వణికిపోయారు. పండించిన పంట కల్లాలకు చేర్చుకోలేక కొందరు చేర్చుకున్న పంటను కుప్పలుగా వేసుకొని, మరికొందరి చేను పూర్తిగా తడిసిపోయి తీవ్ర నష్టాలకు గురయ్యారు. మండలంలోని 18 వేల ఎకరాల్లో వరి సాగవ్వగా, సుమారు 13వేల ఎకరాల వరకు చేను పూర్తిగా తడిసిపోయింది. సకాలంలో కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడంతో పాటు, పంటను రక్షించుకునేందుకు టార్పిన్లు సరఫరాలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో కళ్లముందే పంటను వానకు అప్పగించి నిస్సహాయంగా చూస్తూ ఉండిపోయే పరిస్థితి రైతులు ఎదుర్కొన్నారు. నిన్నటి నుండి వాతావరణం కాస్త తెరిపు ఇవ్వడంతో తడిచిపోయిన తమ ధాన్యాన్ని రైతులు ఎండబెట్టుకునేందుకు పరుగులు తీస్తున్నారు. పొలాల్లోనే పనల రూపంలో ఉన్న పంట తడిచి మొలకలు వచ్చిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పంట నష్టాలను అంచనాలు వేసి నష్టపరిహారం ఇప్పించాలని, అంతేకాకుండా రంగు మారిన ధాన్యాన్ని మిల్లర్లు బేషరతుగా కొనుగోలు చేసేలా ఉత్తర్వులు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.



పార్వతీపురం : తడిచిన ధాన్యాన్ని రోడ్డుపై ఆరబెట్టిన రైతులు

ప్రభుత్వమే ఆదుకోవాలి

నేను ఎకరాన్నర విస్తీర్ణం వరిసాగు చేశాను. తుపానుకు ముందు కోత కోశాను. అయితే తుపాను కారణంగా కురిసిన వర్షాలకు కోసిన పంట నీటిలో మునిగింది. సుమారు రూ.40 వేల వరకు ముదుపు అయ్యింది. చేతికొచ్చిన పంట నీటిపాలవ్వడంతో చేసిన అప్పు ఎలా తీర్చాలో తెలియని పరిస్థితి. కావున ప్రభుత్వమే ఆదుకోవాలి.

- చందనపల్లి కృష్ణారావు, రైతు, చిన బోగిలి.

రైతులను ఆదుకోవాలి

తుపాను కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలి. చేతికి వచ్చిన పంట తుపాను కారణంగా నీటిపాలైంది. అధికారులు క్షేత్రస్థాయి పర్యటన కూడా చేశారు. వీటిపై నివేదికలు ఇచ్చి ప్రభుత్వం అందించాలని కోరుతున్నాం.

- బి.అప్పారావు, చిన్నబోగిలి

నష్టం అంచనా వేశాం...

ఇటీవల కురిసిన వర్షాలకు ముంపునకు గురైన వరి పొలాలను పరిశీలించాం. నష్టం అంచనాలు వేసి ఉన్నతాధికారులకు నివేదిక అందజేశాం. మండలంలోని 61మంది రైతులకు చెందిన సుమారు 35 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు అంచనా వేశాం. అలాగే ముందుస్తు నూర్చిన ధాన్యం 28వేల బస్తాలను రైస్ మిల్లులకు తరలించాం. తరలించిన ధాన్యానికి 48 గంటల్లో వారి ఖాతాలోనే డబ్బులు జమవుతున్నాయి.

ఎస్.అవినాష్, మండల వ్యవసాయాధికారి

రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి : సిపిఎం

ప్రజాశక్తి- కొమరాడ

మిచౌంగ్ తుపాను వల్ల నష్టపోయిన పత్తి, వరి, టమోటా రైతులను తక్షణమే ఆదుకోవాలని సిపిఎం నాయకులు కొల్లి సాంబమూర్తి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తుపాను వల్ల మండలంలోని వరి, టమోటా, పత్తి రైతులు బాగా నష్టపోయారన్నారు. అలాగే పత్తి నేలపాలై రాలిపోయే పరిస్థితి ఉందన్నారు. దీనివల్ల నేల పడిన పత్తి బురదలో కలిసిపోవడంతో తీవ్రంగా పత్తి రైతులకు నష్టం జరిగిందని తెలిపారు. కావున వెంటనే సంబంధిత అధికారులు రైతులు పండించిన పత్తిని పరిశీలించి రైతులకు నష్ట పరిహారం చెల్లించి అన్ని విధాలా కోరారు. అలాగే వరి కూడా కొంతవరకు నష్టం వాటిల్లిందన్నారు. టమోటా తోటలు మబ్బులకు, వర్షానికి పాడైపోయిందని, టమోటా పళ్లు కుళ్ళిపోయి నేల పాలై పంట నష్టం జరిగే పరిస్థితి ఉందని కావున వెంటనే పత్తి, వరి, టమోటా ౖతులను ఆదుకోవాలని కోరారు.

సాలూరు రూరల్ : మిచాంగ్ తుపానుకారణంగా పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.శ్రీనివాసరావు, కోరాడ ఈశ్వరరావు కోరారు. శుక్రవారం వారు తహశీల్దార్ బాలమురళీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు వరి పంట పూర్తిగా దెబ్బతిన్నదని చెప్పారు. రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర సర్వే చేసి రైతులకు ఎకరాకు రూ.50వేలు చొప్పున పరిహారం చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోనేటి చినబాబు వున్నారు.



సాలూరు : తహశీల్దార్‌కు వినతిని అందజేస్తున్న సిపిఎం నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం రాజన్నదొర

అన్నదాతలను ఆదుకుంటాం : రాజన్నదొర

- నష్టం అంచనా నివేదికలు రాగానే చర్యలు
- గర్భిణుల హాస్టల్‌కు బడ్జెట్ కేటాయింపు లేదు

ప్రజాశక్తి - సాలూరు

మిచౌంగ్ తుపాను కారణంగా కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని డిప్యూటీ సిఎం రాజన్నదొర అన్నారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తుపాను వల్ల నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో ఎక్కువ పంటనష్టం జరిగిందని, ఉత్తరాంధ్రా జిల్లాల్లో పెద్దగా పంట నష్టం జరుగలేదన్నారు. వరి చేలు కోసిన తర్వాత వర్షాల వల్ల నష్టం జరిగితే పరిహారం రాదని, కోత కోయని వరి పంటకు నష్టం వాటిల్లితే పరిహారం అందుతుందని చెప్పారు. పంటల నష్టంపై సర్వే జరుగుతున్నదని, నివేదికలు రాగానే ప్రభుత్వం నష్టపరిహారం పంపిణీ చేస్తుందని చెప్పారు. ధాన్యం కొనుగోలులో ఇంతవరకు ఉన్న నిబంధనలు మార్చాలని సిఎంను కోరనున్నట్లు చెప్పారు. తుపాన్ నష్టంపై కేంద్రం కూడా సహకరిస్తుందని ఆశిస్తున్నామని చెప్పారు.

టిడిపి హయాంలో బడ్జెట్ కేటాయింపు లేదు

పట్టణంలోని వైటిసిలో నిర్వహిస్తున్న గిరిజన గర్భిణుల హాస్టల్ నిర్వహణకు సంబంధించి గతంలో టిడిపి ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపు చేయలేదని చెప్పారు. దాని వల్లనే హాస్టల్ నిర్వహణలో సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. 2018లో ఏజెన్సీ ప్రాంతంలో గిరిశిఖర గ్రామం శిరివర నుంచి కిందకు తీసుకొస్తున్న గిరిజన గర్భిణీ మార్గమధ్యంలో ప్రసవించిందని, దీనిపై జాతీయ మానవహక్కుల కమిషన్ స్పందించి రాష్ట్ర ప్రభుత్వానికి, ఐటిడిఎ పిఒకు నోటీసులు జారీ చేసిందని తెలిపారు. ఈ నేపథ్యంలో అప్పటి ఐటిడిఎ పిఒ గిరిజన గర్భిణుల హాస్టల్ ఏర్పాటు చేయాలని సొంత నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి గర్భిణుల హాస్టల్ నిర్వహణకు బడ్జెట్లో కేటాయింపులు చేసి వుంటే ఇప్పుడిన్ని ఇబ్బందులు వచ్చేవి కాదన్నారు. ఇప్పుడు దీని ఆవశ్యకత గుర్తించి బడ్జెట్‌లో చేర్చేలా కృషి చేస్తానని చెప్పారు. అలాగే జాతీయ హెల్త్ మిషన్ నుంచి నిధులు మంజూరయ్యేలా ప్రతిపాదన చేయాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి ని కోరనున్నట్లు చెప్పారు. టిడిపి హయాంలో నియోజకవర్గంలో చేపట్టిన రోడ్డు నిర్మాణాలు ఎక్కడున్నాయో చూపించాలని కోరారు. కాంగ్రెస్, వైసిపి ప్రభుత్వం హయాంలోనే రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నా యని చెప్పారు. గతంలో తోణాం, మామిడిపల్లి రోడ్లను టిడిపి ప్రభుత్వం ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. వంద పడకల ఆసుపత్రి, కందులపథం వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసి టిడిపి నాయకులు వదిలేశారని అన్నారు. శివరాంపురం వంతెన నిర్మాణంపై గతంలో తాను ఎప్పుడూ ఎన్నికల హామీ ఇవ్వలేదని చెప్పారు. కాంగ్రెస్ హయాంలోనే శివరాంపురం వంతెన అవసరాన్ని గుర్తించి నిధులు మంజూరు చేయించినట్లు చెప్పారు. కాంట్రాక్టరు అకాల మరణంతో పనులు మధ్యలో నిలిచిపోయాయని చెప్పారు. మక్కువ రోడ్డును డబుల్ రోడ్ చేయడానికి పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ రోడ్డు నిర్మాణానికి సంబంధించి బిల్లులు మంజూరయ్యేలా సిఎంతో మాట్లాడుతానని చెప్పారు. మిగిలిన పని పూర్తయ్యేలా ప్రతిపాదన పంపించనున్నామని రాజన్నదొర చెప్పారు. విలేకరుల సమావేశంలో అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు జర్జాపు ఈశ్వరరావు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జర్జాపు సూరిబాబు, పట్టణ అధ్యక్షుడు వంగపండు అప్పలనాయుడు, జెసిఎస్ కన్వీనర్ గిరిరఘు, కౌన్సిలర్ గొర్లి వెంకటరమణ, వైసిపి నాయకులు తాడ్డి యశోదకృష్ణ పాల్గొన్నారు.

నేడు జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి -పార్వతీపురంరూరల్

స్థానిక జిల్లా కోర్టులో శనివారం జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు రెండో అదనపు జిల్లా జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్.దామోదరరావు తెలిపారు. అన్ని రకాలైన సివిల్, క్రిమినల్ కేసులు రాజీ చేయడం జరుగుతుందని, కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కక్షిదారులు రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకొని వారి సమయాన్ని, డబ్బును ఆదాచేసుకోవాలని తెలిపారు.



ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

తోటపల్లి దేవస్థానం అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - గరుగుబిల్లి

మండలంలోని తోటపల్లి వెంకటేశ్వరస్వామి, కోదండరామస్వామి ఆలయాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని కురుపాం ఎమ్మెల్యే పి.పుష్పశ్రీవాణి అన్నారు. ఆలయ ప్రాంగణంలో ప్రాకార మండపం నిర్మాణంతో పాటు అర్చకుల వసతి గృహాల నిర్మాణాలకు శుక్రవారం ఆమెతో పాటు వైసిపి జిల్లా అధ్యక్షులు శత్రు చర్ల పరీక్షిత్‌రాజు శంకుస్థా పన చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దాతలు దేవాలయ అభివృద్ధికి ముందుకు రావడం అభినందనీయమ న్నారు. అలాగే ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూర య్యేలా తనవంతు కృషి చేస్తానన్నారు. పరీక్షిత్‌రాజు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి దాతలు తమవంతు సహాయ సహకారాలు అందిం చాలని కోరారు. అలాగే ప్రభుత్వ సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి మరింతమంది దాతలు ముందుకు రావాలని కోరారు. తోటపల్లి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మర్రాపు సత్యనారాయణ, కార్యనిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ, గరుగుబిల్లి రావుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచులు కలిశెట్టి ఇందుమతి, బొంతాడ మహేశ్వరరావు(మహేష్), ట్రస్ట్ బోర్డ్ సభ్యులు బోను వాగ్దేవి, గౌరీశంకర్ పాత్రో, గంటేడ సింహాచలంనాయుడు, కుసుమూరు సాగర్, గంట శ్రీధర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సికిల్ సెల్ ఎనీమియాను గుర్తించాలి

ప్రజాశక్తి - పార్వతీపురం

ప్రజల్లో సికిల్ సెల్ ఎనీ మియాను గుర్తించాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి పి.విష్ణుచరణ్ అన్నారు. గిరిమిత్ర సమావేశ మందిరంలో వైద్యాధికారులకు, ఎఎన్ఎమ్‌లకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సికిల్‌సెల్ ఎనీమియాపై శుక్రవారం నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు విష్ణుచరణ్ మాట్లాడుతూ ప్రజల్లో సికిల్ సెల్ ఎనీమియాపై అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని, వ్యాధిని త్వరగా గుర్తించడం వల్ల ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడవచ్చని అన్నారు. ఇందుకు ప్రభుత్వం వ్యాధిని త్వరగా గుర్తించేందుకు వీలుగా పంపిణీ చేసిన ర్యాపిడ్ టెస్ట్ కిట్లు ద్వారా మరింత సులభతరమవుతుందని అన్నారు. సికిల్ సెల్ ఎనీమియాను నిర్మూలించడం ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి ఒక్కరూ ఈ శిక్షణ ద్వారా పూర్తి పరిజ్ఞానం పొంది వ్యాధిని త్వరగా గుర్తించి ప్రజల్లో అవగాహన పెంపొందించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బగాది జగన్నాథరావు మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియాపై శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర స్థాయి స్క్రీనింగ్ బృందం జిల్లాకు వచ్చిందన్నారు. ఈ బృందం రాపిడ్ టెస్ట్ కిట్లు ద్వారా వ్యాధిని గుర్తించే విధానం, వివరాలు ఆన్లైన్ చేయు పద్ధతులపై శిక్షణ ఇస్తారని అన్నారు. రక్త హీనత, అలసట, బలహీనత, కళ్లు లేదా చర్మం పసుపు రంగుగా మారడం, తీవ్రమైన ఒళ్ళు నొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది మొదలగు లక్షణాలు ద్వారా గుర్తించ వచ్చని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆర్‌బిఎస్‌కె అధికారి డాక్టర్ డి. భాస్కరరావు, డిప్యూటీ డిఎంహెచ్‌ఒలు శివకుమార్, విజయ పార్వతి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి. జగన్మోహనరావు, డాక్టర్ ఎం.వినోద్, శిక్షణా బృందం సంతోష్ కుమార్ పాత్రో, సిహెచ్.పి.వి కిరణ్ తదితరులు ఉన్నారు.



శిక్షణలో మాట్లాడుతున్న ఐటిడిఎ పిఒ విష్ణుచరణ్

ఆశాల నిరసన 14కు మార్పు

ప్రజాశక్తి - మక్కువ

ఈనెల 11, 12 తేదీల్లో కలెక్టర్ ఆఫీసు వద్ద జరగబోయే నిరసన కార్యక్రమం 14, 15 తేదీలకు వాయిదా పడినట్టు ఆ యూనియన్ నాయకులు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆశాలంతా ఈ మార్పును గమనించాలని యూనియన్ నాయకులు గౌరి, ఎం.తులసి, ఎం.ఉమామహేశ్వరి, పి.గంగ, కె.మంజుల, సిఐటియు నాయకులు టి.ప్రభాకర్ తెలిపారు.



నగర పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న కార్మికులు

పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి -పాలకొండ

నగర పంచాయతీల్లో ఏళ్ల తరబడి శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదని సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు అన్నారు. శుక్రవారం నగర పంచాయతీ కార్యాలయం వద్ద కార్మికులతో సమావేశం నిర్వహించారు. డివిజన్ కేంద్రమైన పాలకొండలో రోజురోజుకు జనాభాతోపాటు, ఇళ్లు కూడా పెరుగుతున్నాయని, సంపూర్ణ పారిశుధ్య నిర్వహణకు తగు చర్యలు తీసుకోవడంలో, కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు, పాలకవర్గం శ్రద్ధచూపడంలేదని అన్నారు. దసరా ఉత్సవాల్లో స్పెషల్ డ్రైవ్‌లో పని చేసిన కార్మికులకు నేటికి వేతనాలు చెల్లించలేదన్నారు. కరోనా కాలంలో మృత్యువాత పడిన కార్మికులు కుటుంబాలకు కారుణ్య నియమకాలు తక్షణమే చేపట్టాలన్నారు. జీవో నెంబరు 25 ప్రకారం చనిపోయిన కార్మిక కుటుంబాలకు రూ.2లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆరేళ్ల కిందట ఇచ్చిన పని ముట్లు పూర్తిగా పాడయ్యాయని, కొత్త పరికరాలు ఇవ్వాలన్నారు. కార్మికుల సంఖ్య పెంచాలన్నారు. ఈ సమస్యలు పరిష్కా రించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో కార్మిక సంఘం నాయకులు పడాల భాస్కరరావు, చింతల సంజీవు, పడాల వేణు, శ్రీదేవీ, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోరుతూ

మున్సిపల్ ఉపాధ్యాయుల నిరసన

ప్రజాశక్తి - కలెక్టరేట్

మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శులు కె.భాస్కరరావు, ఎన్.శ్రీనివాస రావు మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల దీర్ఘకాల సమస్యలు పరిష్కరించాలని ఇప్పటికే యుటిఎఫ్ విద్యాశాఖ అధికారులకు విజ్ఞప్తి చేసిందన్నారు. అయినా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ఈ నేపథ్యంలోనే డిఇఒ కార్యాలయం వద్ద నిరసన చేపట్టినట్టు తెలిపారు. మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ ఖాతాలు తెరవాలని, బదిలీలు, పదోన్నతులు తక్షణమే చేపట్టాలన్నారు. అన్ని పాఠశాలలకు బోధనేతర సిబ్బందిని నియమించాలని, ఉన్నత పాఠశాలల్లో అన్ని పోస్టులు అప్‌గ్రేడ్ చేయాలని, మెడికల్ బిల్లులు కొత్త డిడిఒల ద్వారా అనుమతించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఇఒ ప్రేమ్‌కుమార్‌కు వినతిని అందజేశారు. నిరసనలో యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ డి.పోలినాయుడు, పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కె.హరికష్ణ తదితరులు పాల్గొన్నారు.



15న ఉద్యోగ మేళా

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

ఉపాధి కల్పనలో భాగంగా స్థానిక గాయత్రి డిగ్రీ కాలేజీలో ఈ నెల 15న (శుక్రవారం) జాబ్ మేళా నిర్వహిస్తునందని, ఈ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. శుక్రవారం ఆయన క్యాంప్ కార్యాలయంలో జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ మేళా కు 16 కంపెనీ ప్రతినిధులు హాజరవుతారన్నారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఎంబిఎ, బిటెక్, ఎంఎస్‌సి చదివే అభ్యర్థులు అర్హులని వారు తమ వివరాలను skilluniverse.apssdc.in వెబ్ సైట్‌లో నమోదు చేసుకోవాలని జిల్లా నైపుణ్య అభివద్ధి అధికారి సాయికుమార్ తెలిపారు. ఈ జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణలో గాయత్రి కళాశాల కరెస్పాండెంట్ మణి కుమార్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, స్కిల్ డెవలప్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 6305110947, 6303493720 నంబర్లను సంప్రదించాలన్నారు.

రుక్మిణిగూడలో పిఒ పర్యటన

ప్రజాశక్తి - సీతంపేట

మండలంలోని రుక్మిణిగూడను ఐటిడిఎ పిఒ కల్పనాకుమారి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి, గ్రామ సమస్యలను అడిగి తెలుసు కున్నారు. గ్రామానికి వీడీవీకే కేంద్రాన్ని మంజూరు చేస్తామన్నారు. అదే విధంగా రోడ్డు, తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొంటామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల సందర్శన

మండలంలోని మల్లి గురుకుల పాఠశాలను పిఒ కల్పనాకుమారి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. బాగా చదవాలని విద్యార్థులకు సూచించారు. ఏమైనా సందేహాలుంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని అన్నారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి వారి సామర్థ్యాన్ని తెలుసుకొన్నారు. అలాగే ఉపాధ్యాయు లతో మాట్లాడుతూ సకాలంలో సిలబస్ పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వాసుదేవ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీని కప్పేసిన మంచు దుప్పటి

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

శీతాకాలం వచ్చిందంటే చాలు గుమ్మల క్ష్మీపురం ఏజెన్సీలో మంచు ప్రభావం ఎక్కువ. ఇందులో భాగంగానే శుక్రవారం వేకువ జాము నుంచి ఉదయం 8 గంటల వరకు మంచు ఎక్కువగా కురిసింది. దట్టమైన పొగమంచు కురవడంతో వాహనచోదకులు పడ్డారు. మరోవైపు మంచు ప్రభావం వల్ల గర్భిణులు, చిన్నారులు, వృద్ధులు బయట తిరగరాదని వైద్యులు సూచిస్తున్నారు. మంచుతో జలుబు, దగ్గు పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. గుమ్మలక్ష్మీపురం, ఎల్విన్ పేట, లక్కగూడ, తాడికొండ కేదారిపురం తదితర ప్రాంతాల్లో మంచు ఎక్కువగా కురిసింది.





సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

సచివాలయాలతోనే గ్రామ స్వరాజ్యం

ప్రజాశక్తి - కురుపాం

సచివాలయాలతోనే గ్రామ స్వరాజ్య పాలన సాగుతుందని స్థానిక ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి అన్నారు. శుక్రవారం జియ్యమ్మవలస మండలంలో గల బిజెపురంలో రూ.38.6 లక్షలతో కొత్తగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ పథకాలు గ్రామస్థాయిలోనే ప్రజలకు నేరుగా అందాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి వాలంటీర్ ద్వారా సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు ఎం.శశికళ, స్థానిక సర్పంచులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

ప్రజాశక్తి - పార్వతీపురంటౌన్

పట్టణంలోని పలు వార్డుల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు ప్రారంభించి పనులు వేగవంతంగా చేయాలని స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు కాంట్రాక్టర్లకు సూచించారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్టర్లతో కలిసి అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం ప్రాసెస్‌లో ఉన్న అభివృద్ధి పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని, అలాగే చేపట్టాల్సిన అత్యవసర అభివృద్ధి పనులను కూడా సత్వరమే ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. అభివృద్ధి పనులను పూర్తి చేయడంలో ఎలాంటి అలసత్వం వహించకుండా అనుకున్న సమయంలోగా పూర్తి చేసి పట్టణ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బి గౌరీశ్వరి, కమిషనర్ జె.రామఅప్పల నాయుడు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, పాల్గొన్నారు.

గిరిజన కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాశక్తి - సీతంపేట

మండలంలోని మొగధారకు చెందిన చీమల ప్రేమ్ ఏడాది క్రితం విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన ఎమ్మెల్యే వి.కళావతి చొరవతో సిఎం రిలీఫ్ ఫండ్ ప్రతిపాదన పంపించి ఆర్థిక సహాయం వచ్చేలా కృషి చేశారు. శుక్రవారం మృతి చెందిన ప్రేమ్ తల్లిదండ్రులు మీనా, వినోద్‌కు ఎమ్మెల్యే రూ.2 లక్షలు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి బి.ఆదినారాయణ, సర్పంచులు తిరుపతిరావు, ఆరిక కళావతి, జడ్పిటిసి ప్రతినిధి రాము, వైస్ ఎంపిపి కె.సరస్వతి, నాయకులు ప్రకాశరావు, భాస్కరరావు, పాల్గొన్నారు.

రెవెన్యూ కార్యాలయాన్ని పరిశీలించిన జెసి

ప్రజాశక్తి - మక్కువ

స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సూర్యనారాయణ, ఇతర సిబ్బందితో పిడిఎస్ బియ్యం పంపిణీపై చర్చించారు. అలాగే జగనన్న భూ సర్వేపై కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. డి పట్టా భూముల రెగ్యులైజేషన్ సంబంధించి ఎంతవరకు పూర్తయ్య అనే వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. అలాగే ధాన్యం సేకరణకు సంబంధించి కొనుగోలు కేంద్రాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. తుపాను వల్ల జరిగే పంట నష్టాలను కూడా వెంటనే వ్యవసాయశాఖ అధికారుల ద్వారా తెప్పించుకోవాలని తహశీల్దార్‌కు సూచించారు



పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న సుబ్బారావు

సిమెంట్ బస్తాలు వితరణ

ప్రజాశక్తి - బలిజిపేట

మండలంలోని అరసాడకు చెందిన యర్ర అప్పలనాయుడుకు సత్య సాయి సేవా సమితి కన్వీనర్ వెలది సుబ్బారావు శుక్ర వారం సిమెంటు బస్తాలు అందించారు. అలాగే మరో 20 మందికి దుప్పట్లు, రగ్గులు పళ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో శీరాపు శంకరరావు, రాములు, గౌరు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం వివిధ రకాలైన రుణ సదుపాయాలు కల్పిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ పి.కిరణ్ కుమార్ కోరారు. గుమ్మలక్ష్మీపురంలో వివిధ రుణాల కింద మంజూరైన యూనిట్లను ఆయన ప్రారంభించారు. ఇందులో భాగంగా ముందుగా గుమ్మలక్ష్మీపురం సాయిబాబా మహిళా సంఘం సభ్యులు సుగ్గు పార్వతికి రూ.నాలుగు లక్షలతో మంజూరు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. సాయిబాబా మహిళా సంఘానికి చెందిన మద్ది గీతకు రూ.16 లక్షలతో మంజూరైన మొబైల్ సేల్స్, స్పేర్స్, సర్వీసింగ్ సెంటర్ ప్రారంభించారు. ఎంఇజిపి రుణంతో గ్రౌండ్ చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎపిఎం ఆదయ్య, మండల సమాఖ్య ఒబిలు, విఒఎలు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ ఇవ్వాలి

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

రాష్ట్ర ప్రభుత్వం ఎపిపిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో రాష్ట్రంలోని ఆదివాసీ విద్యార్థులందరికీ ఐటిడిఎల ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇప్పించాలని ట్రైబల్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రొబ్బా లోవరాజు కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనేక ఏళ్ల తర్వాత గ్రూప్-2 నోటిఫికేషన్ వచ్చిన సందర్భంగా ఈ అవకాశం ప్రతి ఒక్కరూ వినియోగించుకోవడం శుభపరిణామన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో పోటీ పరీక్షలకు సిద్ధమవ్వడానికి సరైన మౌలిక సదుపాయాలు ఉండవని, కావున గ్రూప్-2కు సంబంధించి మెటీరియల్ కూడా ప్రతి సచివాలయం పరిధిలో అందుబాటులో ఉంచినట్లయితే ఆ సచివాలయం పరిధిలో ఉన్న విద్యార్థులంతా ఈ అవకాశాన్ని వినియోగించుకుంటారన్నారు.

లచ్చయ్యపేటలో ఫ్యామిలీ ఫిజీషియన్

ప్రజాశక్తి - సీతానగరం



రక్తనమూనాలు సేకరిస్తున్న వైద్యాధికారి ఉషారాణి

మండలంలోని లచ్చయ్యపేటలో శుక్రవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. సీతానగరం ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారిని పి.ఉషారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులైన షుగర్, బిపి, ఒంటి నొప్పులు వంటి వ్యాధులకు రోగులను తనిఖీ చేసి మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే గర్భిణీలకు తనిఖీలు నిర్వహించి పలు సూచనలు చేశారు. వారు ఎప్పటికప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. కార్యక్రమంలో ఎఎన్‌ఎం, ఆశా 14 సిబ్బంది పాల్గొన్నారు.

శిక్షణను వినియోగించుకోండి

ప్రజాశక్తి - సీతంపేట

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు ఎంపిడిఒ కె.గీతాంజలి సూచించారు. స్థానిక వైటిసిలో సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లకు శిక్షణా తరగతులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతులకు ఈనెల 7 నుంచి 13 వరకు జరుగుతాయని అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. ఎపి ఎస్సైఆర్‌డి అసిస్టెంట్ కమిషనర్ కృష్ణమోహన్ సచివాలయ సిబ్బంది విధులు, విధానాలు, పనులు గురించి వివరించారు. శిక్షణలో ఇఒపిఆర్‌డి కొండపల్లి సత్యం, కార్యదర్శులు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో మాజీ ప్రజాప్రతినిధుల సదస్సు

ప్రజాశక్తి - పార్వతీపురం రూరల్

నియోజకవర్గస్థాయి టిడిపి మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధుల సదస్సు శుక్రవారం నియోజకవర్గం ఇన్‌ఛార్జి బోనెల విజయచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో విజయచంద్ర మాట్లాడుతూ టిడిపి హయాంలో సర్పంచ్‌గా పనిచేసిన వారికి గ్రామాల్లో గౌరవం ఉండేదని అన్నారు. ప్రస్తుతం అభివృద్ధి చేయడానికి నిధుల్లేవని, ప్రజలు కలిసి సమస్యలు తీర్చలేని పరిస్థితి నెలకొందన్నారు. డబ్బులు పంచితే గెలవచ్చని ఆలోచనలో వైసిపి నాయకులున్నారని, అది ఎంత మాత్రం వాస్తవం కాదని అన్నారు. పల్లెలు దేశానికి పట్టుగొమ్మలని, ఏ దేశ ప్రధానులు, అధ్యక్షులు భారతదేశం వస్తే దేశ ప్రగతిని అంచనా వేసే పరిస్థితి ఉండేదని, వైసిపి అధికారంలోకి వచ్చాక పల్లెలు అభివృద్ధికి దూరమైపోయాయని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ద్వారపురెడ్డి జగదీష్, బొబ్బిలి చిరంజీవులు 14, 15 ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం వేరే పథకాలకు మళ్లించి అపకీర్తిని మూటకట్టుకోవడమే కాకుండా స్థానిక సంస్థలను బలహీనపరిచేలా పరిపాలన కొనసాగించిందని విమర్శించారు. దీనివల్ల స్థానిక ప్రజాప్రతినిధులకు పరిపాలనలో జోక్యం కలిగించుకుని అభివృద్ధి నిరోధకానికి కారకులయ్యారని విమర్శించారు. సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చామని ఘనంగా చెప్పుకున్నప్పటికీ అందులో సర్పంచు ఎంపీటీసీ, జడ్పి టిసి వంటి వారికి ప్రాతినిధ్యం లేకుండా చేశారని అన్నారు. దీనిపై చంద్రబాబు రాష్ట్రవ్యాప్తంగా పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులను కూడగట్టి ప్రభుత్వంపై సమరభేరీ మోగిస్తారు అన్నారు. అందుకు అందర్నీ కలుపుకుపోయి పోరాటానికి సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో బలిజిపేట, సీతానగరం, పార్వతీపురం మండలాలకు చెందిన మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు జడ్పిటిసిలు పాల్గొన్నారు.



సదస్సులో పాల్గొన్న మాజీ ప్రజాప్రతినిధులు

ఎంఆర్‌సి సిబ్బందికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - వీరఘట్టంంంం

స్థానిక విద్యా వనరుల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు శుక్రవారం ఎఇఒలు గౌరి నాయుడు, ఆనందరావులు ఆర్థిక సహాయం అందజేశారు. విద్యావనరుల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిఆర్‌పిలు, ఎంఐఎస్, ఎల్‌డి ఆఫీస్ సబార్డినేటర్ 9 మంది ఉద్యోగులకు నాలుగు నెలల నుంచి జీతాలు అందకపోవడంతో వీరు ఆర్థికంగా పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మండలంలోని ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగులు, జెఎసి ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో కొంత మొత్తాలను పోగుచేసి ఉద్యోగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెఎసి ఉపాధ్యాయ సంఘ నాయకులు పైడ్రాజు, గోవిందరావు, కెటిపి పోలినాయుడు, విజయ్‌కుమార్, సిఆర్‌పిలు, విద్యా వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



ఎంఆర్‌సి సిబ్బందికి ఆర్థికసాయాన్ని అందజేస్తున్న ఎంఇఒలు



సీతానగరంలో క్రీడా పరికరాలను పంపిణీ అందజేస్తున్న ఎంపిడిఒ ప్రసాద్

క్రీడా పరికరాలు పంపిణీ

ప్రజాశక్తి -సీతానగరం

ఈనెల 15 నుంచి జరగనున్న ఆడుదాం.... ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించిన క్రీడా పరికరాలను ఎంపిడిఒ ఎంఎస్‌ఎల్‌ఎన్ ప్రసాద్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా గ్రామ స్థాయిలో ఆటలు సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసి గెలుపొందిన వారిని మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి ప్రస్తుతానికి వెళ్లడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో 14 ఏళ్ల నుంచి యువతీ, యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు ఎం.బాబ్జీ, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఇ.ప్రసన్నలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మక్కువ: మండలంలోని 17 సచివాలయాలకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కిట్లను శుక్రవారం అందజేశారు. స్థానిక ఎంపీడీవో సూర్యనారాయణ ఆధ్వర్యంలో వైసిపి మండల నాయకులు ఎం.రంగు నాయుడు సచివాలయ కార్యదర్శులకు అందజేశారు క్రికెట్ వాలీబాల్ షటిల్ రింగ్ ఆటలకు సంబంధించిన వస్తువులను అందజేశారు ఈ కార్యక్రమంలో అన్ని సచివాలయాల కార్యదర్శులు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు

గరుగుబిల్లి : ఎంపిడిఒ జి.పైడితల్లి చేతుల మీదుగా సచివాలయాలకు వివిధ రకాల ఆటలకు సంబంధించిన స్పోర్ట్స్ కిట్ల పంపిణీ చేయడం జరిగింది.

విద్యార్థులకు పద్యపఠన పోటీలు

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

పద్య పఠనం ధారనాశక్తికి మూలమని ప్రధానోపాధ్యాయులు కె.ప్రశాంతి అన్నారు. జిల్లా గ్రంథాలయ సంఘం అధ్వర్యంలో మండలంలోని సంగంవలస మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పద్య పఠన పోటీలు శుక్రవారం నిర్వహించింది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం ప్రశాంతి మాట్లాడుతూ ఇటువంటి పోటీల్లో పాల్గొనడం విద్యార్థులకు మంచి అవకాశమన్నారు. ఎపి గ్రంథాలయ సంఘ జిల్లా అధ్యక్షులు టి. శివకేశవరావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఒక ప్రజా గ్రంథాలయం ఏర్పాటు చేసుకోవాలన్నారు. సంగంవలసలో స్వయంగా ఒక ప్రజా గ్రంథాలయం ఏర్పాటు చేసుకొని ఆదర్శంగా నిలిచిందన్నారు. గ్రంథాలయాన్ని విద్యార్థులంతా వినియోగించుకోవాలని, బాగా చదివి, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం విజేతలైన విద్యార్థులకు పుస్తక బహుమతి పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంఘ నాయకులు బడే సత్యనారాయణ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కోర్టు వద్ద నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి-పాలకొండ

నూతన భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యాన న్యాయవాదులు కోర్టు ఎదుట నిరసన తెలిపారు. ప్రజా వ్యతిరేక చట్టాన్ని ప్రభుత్వం తీసుకురాడం సరికాదన్నారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం ప్రతినిధులు కర్రా రవి, బి.రాంబాబు, మురళీమోహనరావు, కర్నేన అప్పలనాయుడు, బత్తిన మోహన్, బలగ బుజ్జి

జిల్లా మహాసభను జయప్రదం చేయండి : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి - కురుపాం

ఎస్‌ఎఫ్‌ఐ 31వ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని కార్యదర్శి పి.రాజశేఖర్, ఉపాధ్యక్షులు ఎ.గంగారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం కురుపాంలో మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ మహాసభలు ఈనెల 18, 19 తేదీల్లో పాలకొండ పట్టణంలో జరుగుతాయన్నారు. ఈ మహాసభల్లో విద్యారంగంలో వస్తున్న మార్పులు, సమస్యలపై ఎస్‌ఎఫ్‌ఐ చేసిన పోరాటాలు వాటి ఫలితాలపై చర్చించి భవిష్యత్తు విద్యాభివద్ధికి దోహదపడే విధంగా ఈ వేదిక కానుందన్నారు. ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుండి 200 మంది ప్రతినిధులు, రాష్ట్ర నాయకత్వం పాల్గొనుందని, 18 న పాలకొండ పట్టణంలో ప్రదర్శన, 19న ప్రతినిధుల సభ ఉంటుందని కావునా విద్యార్థులు, మేధావులు, అభ్యుదయవాదులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా మాజీ అధ్యక్షులు బి.రమేష్, విద్యార్థులు సోమేష్, రమ్య పాల్గొన్నారు.

ఎస్‌ఐ అమ్మన్నరావు బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి - గరుగుబిల్లి



స్థానిక ఎస్‌ఐగా వై.అమ్మన్నరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు లా అండ్ ఆర్డర్‌కు లోబడి ఉండాలని, చట్ట వ్యతిరేక చర్యలు చేపట్టరాదని, గ్రామాల్లో చిన్న చిన్న విషయాలకు తగాదాలుపడొద్దని, యువత చేతిలో దేశభవిత ఉందని,ప్రతి వాహన చోదకులు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనదారుడు తప్పక లైసెన్స్ కలిగి ఉండాలని, లేకపోతే తప్పక వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో ఎలాంటి చట్టవ్యతిరేక చర్యలు చేయకూడదని తెలిపారు.

నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు : ఎంపిపి

ప్రజాశక్తి - వీరఘట్టం

ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం చూపితే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని ఎంపిపి డి.వెంకటరమణ నాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలస్థాయి వ్యవసాయ సలహా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గతేడాది మీ నిర్లక్ష్యం వల్ల ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చిందని, ఇప్పుడు ఆ పరిస్థితి రాకుండా ప్రతి రైతు వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలుపై గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గత ఏడాది రైతుల నుంచి ట్రక్కు సీటు ఇచ్చేందుకు చేతివాటం చూపినట్లు ఆరోపణలు ఉన్నాయని, ఇప్పుడు అదే పరిస్థితి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కర్రీ లీలాప్రసాద్ మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల పంట నష్టం వాటిల్లినప్పటికీ అక్కడక్కడ పంట దిగుబడి తగ్గిందన్నారు. పంట నష్టాల రైతులు వివరాలను నివేదికలు తయారుచేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. మండల వ్యవసాయ అధికారి జక్కువ సౌజన్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పిఎసిఎస్ డైరెక్టర్లు భోగి మాణిక్యచంద్రశేఖర్, రంబ శ్రీనివాసరావు, బోర్డు డైరెక్టర్లు ఎస్.సింహాచలం, వి.శ్రీరాములు, మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారి కృష్ణకాంత్, విఎఎలు తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలి

సీతానగరం : మండలంలోని తక్షణమే ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని వ్యవసాయ సలహా మండలి సభ్యులు కోరారు. శుక్రవారం మండల వ్యవసాయ సలహామండలి సమావేశం ఎఒ ఎస్.అవినాష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ మిల్లుల్లోనే ట్యాగింగ్ చేయాలని, గోనె సంచులు, హమాలీ నగదు త్వరితగతిన జమ అయ్యేలా చూడాలని కోరారు. అనంతరం ఎఒ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నామని, మండల పరిధిలోని మిల్లులు మాత్రమే ట్యాగింగ్ అయిందని తెలిపారు. అదే విధంగా ఇప్పటి వరకు 31705 బస్తాల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. క్వింటా ధాన్యం మద్దతు ధర రూ.2183 నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే మిచౌంగ్ తుపాను కారణంగా కుప్పలుగా వేసుకున్న పనలను ఎండలో పెట్టి కొనుగోలుకు సిద్ధం చేయాలని సూచించారు. ఒకవేళ పనలు ఏమైనా తడిచినా వాటికి ఉప్పు ద్రావణం పిచికారీ చేసుకోవడం వల్ల వచ్చే నష్టాన్ని తగ్గించవచ్చని సూచించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు ఎం.బాబ్జీ, వ్యవసాయ సలహా మండలి చైర్మన్, బోర్డు సభ్యులు కోరారు.

చెరువును తలపిస్తున్న రోడ్డు

గోతుల్లో పడవలు వదులుతూ టిడిపి నిరసన

ప్రజాశక్తి - మక్కువ

మండల కేంద్రమైన మక్కువ ప్రధాన రహదారి చెరువును తలపిస్తున్నా ప్రభుత్వానికి ప్రజల అవస్థలు పట్టడం లేదని సాలూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గుమ్మడి సంధ్యారాణి విమర్శించారు. శుక్రవారం ఆమె టిడిపి మండల స్థాయి నాయకులతో కలిసి ప్రధాన రహదారిలో ఉన్న గోతుల వద్ద కాగితపడవలు వదులుతూ నిరసన చేపట్టారు. రహదారి అధ్వానంగా ఉన్నందున మండల కేంద్రానికి రావాలంటే ప్రజలు నానా అవస్థలు పడుతూ శాపనార్థాలు పెడుతున్నారని ఆమె విమర్శించారు. వెంటనే ప్రభుత్వం, అధికారులు చర్యలు చేపట్టి రహదారిని బాగు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం ఇటీవల తుపానుకు తడిసి ముద్దయిన పంటలను ఆమె పరిశీలించారు. రంగు మారిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు జి.వేణుగోపాలరావు, మావుడి ప్రసాదరావునాయుడు, ఇతర టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.



భారీ గోతుల్లో పడవులు వదులుతూ నిరసన తెలుపుతున్న సంధ్యారాణి

వల్లాడలో ఉచిత పశు వైద్య శిబిరం

గుమ్మలక్ష్మీపురం : మండలంలోని రాయగడ జమ్ము పంచాయతీ గిరిశిఖర గ్రామం వల్లాడలో నాబార్డు సహకారంతో, జట్టు సంస్థ పర్యవేక్షణలో జీవ ప్రాజెక్టు, పశుసంవర్ధక శాఖ ఉమ్మడిగా శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గొరడ పశు వైద్యులు డాక్టర్ పి.లక్ష్మణరావు మాట్లాడుతూ, శీతాకాలంలో మూగ జీవాలైన పశువులు, కోళ్లు, మేకలు, గొర్రెలకు వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.. అలాగే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలు చాలా ఉపయోగపడతాయని, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జీవ ప్రాజెక్ట్ కో-ఆర్డినటర్ జి.ప్రభోధ్ మాట్లాడుతూ వ్యాధులు సోకిన తర్వాత చర్యలు తీసుకొనే బదులు ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోవడం అత్యుత్తమైందన్నారు. ఈ మేరకు రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జట్టు కోఆర్డినేటర్ జి.మురళి మోహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.కార్తీక్ రాయుడు, సిఆర్‌పికె దేవి, రైతులు పాల్గొన్నారు.

గర్భిణుల హాస్టల్ తనిఖీ

ప్రజాశక్తి - సాలూరు

పట్టణంలోని గుమడాం వైటిసిలో ఉన్న గిరిజన గర్భిణుల హాస్టల్‌ను శుక్రవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎంఎన్ రాణి తనిఖీ చేశారు. హాస్టల్‌లో ఉన్న గిరిజన గర్భిణుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. భోజనం నాణ్యత, వైద్య సేవల గురించి ఆమె ఆరా తీశారు. వైటిసి మేనేజర్ విద్యాసాగర్ హాస్టల్ నిర్వహణకు సంబంధించి వివరించారు. అంతకు ముందు ఆమె పట్టణంలోని రామాకాలనీలో అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట సిడిపిఒ సత్యవతి ఉన్నారు.

గురువులు గర్వించేలా చదవాలి

ప్రజాశక్తి- గుమ్మలక్ష్మీపురం

కళాశాలకు పేరు తెచ్చిన పూర్వ విద్యార్థి రమేష్‌లా, మండలానికి వన్నెతెచ్చిన మనస్వినిలా ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు, గురువులు గర్వించేటట్లు ఉండాలని గుమ్మలక్ష్మీపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి. శ్రీ వరం ఆకాంక్షించారు. జాతీయస్థాయిలో ట్రాన్స్ గోవాలో జరిగిన జెండర్ 10 కిలోమీటర్లు పరుగు పందెంలో రమేష్ ప్రథమ స్థానం, 50,000 నగదు బహుమతి గెలుపు పొందారని ఆమె తెలిపారు. కెజిబివి విద్యార్థిని మనస్విని ప్రభుత్వ ప్రోత్సాహంతో అమెరికా దేశం కొలంబియా యూనివర్సిటీకి వెళ్లిందని విద్యార్థులకు వివరించారు. వీరి ప్రతిభను గుర్తించి ప్రిన్సిపాల్, అధ్యాపకులు సన్మానించారు. కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ శ్రీలక్ష్మి, అధ్యాపకులు ఉన్నారు.

పాత్రికేయులపై విద్యుత్‌శాఖ ఇఇ దుర్భాషలు

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

పట్టణంలో గల విద్యుత్‌శాఖ కార్యాలయానికి వార్త సేకరణకు వెళ్లిన ముగ్గురు పాత్రికేయులపై ఆ శాఖ కార్యాలయ అధికారి వివి కిషోర్ దుర్భాషలాడిన సంఘటన చోటు చేసుకుంది. శుక్రవారం సాయంత్రం విద్యుత్‌శాఖ ఉద్యోగి జె. ఆనందరావు ఉద్యోగోన్నతిపై బదిలీకి సంబంధించి తనకు అన్యాయం జరిగిందని కార్యాలయ ఆవరణలో ఇఇ కారు వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సమాచారం తెలుసుకున్న ముగ్గురు పాత్రికేయులు ఇఇని వివరణ అడిగేందుకు కార్యాలయంలోకి వెళ్లారు. దీంతో ఆయన పాత్రికేయులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ దుర్భాషలాడి బయటకు వెళ్లమని చెప్పారు. దీంతో ఇఇ క్షమాపణ చెప్పాలని పాత్రికేయులు కార్యాలయం బయట నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న పట్టణ సిఐ కృష్ణారావు విలేకరులను, ఇఇను పట్టణ పోలీస్ స్టేషన్‌కు పిలిచి మాట్లాడారు. పాత్రికేయులు పట్టణ పోలీస్ స్టేషన్లో ఇఇపై ఫిర్యాదు చేశారు.

పోలమాంబ చందన బహుళ దీపోత్సవం

మండలంలోని శంబరలో ప్రఖ్యాతిగాంచిన పోలమాంబ అమ్మవారి ఆలయం వద్ద బహుళ ఏకాదశి శుక్రవారం పురస్కరించుకొని దీపోత్సవం జరిగింది. ఆలయ ఇఒ వివిఎస్ నారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

-ప్రజాశక్తి, మక్కువ



సారా స్థావరాలపై దాడులు

ప్రజాశక్తి -పార్వతీపురంరూరల్

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ ఎల్.ఉపేంద్ర ఆధ్వర్యంలో ఆంధ్రా ఒడిషా సరిహద్దుల్లో ఎస్‌ఇబి సిబ్బంది దాడులు నిర్వహించి 1200 లీటర్ల బెల్లపు ఊట, 40 లీటర్ల నాటు సారా ధ్వంసం చేసి, ఒకరిపై కేసు నమోదు చేశారు. మండలంలోని కొత్తవలసలో గుట్టు చప్పుడుగా పీడిక అసు అలియాస్ వాసు అను వ్యక్తి ఒడిషా నుంచి వలస వచ్చి గ్రామంలో అక్రమంగా నాటు సారా తయారు చేస్తున్నారన్న సమాచారం మేరకు దాడులు చేసి 1200 లీటర్ల నాటు సారా తయారు చేసే బెల్లపు ఊట, 40 లీటర్ల నాటు సారా, వంట పాత్రలు ధ్వంసం చేసి సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ దాడుల్లో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఎస్‌ఐ వివి రమణ, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

కురుపాం : జియమ్మవలస మండలం చినమేరంగిలో ముందస్తు సమాచారం మేరకు ఎస్‌ఇబి సిబ్బంది, పోలీసులు కలిసి శుక్రవారం నాటు సారా స్థావరాలపై దాడులను నిర్వహించి 300 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కురుపాం ఎస్‌ఇబి ఎస్‌ఐ బివి నాగభూషణరావు మాట్లాడుతూ ఈ దాడుల్లో బొత్స పద్మ అనే మహిళ వద్ద (6కెన్లు) 120 లీటర్లు, బొమ్మాళి రాజేశ్వరరావు వద్ద 180 లీటర్లు నాటుసారాను స్వాధీనం చేసుకొని, ఒకర్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో డిటిఎఫ్ ఎస్‌ఐ జె.రాజశేఖర్, ఎం.రవి ప్రసాద్, చినమేరంగి సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM E.A.NO.151 OF 2023 IN E.P NO.68 OF 2022 IN DISPUTE.NO: 254 OF 2020

Between:
M/s. Margadarsi Chit Fund Private Limited, MVP Colony Branch, Visakhapatnam its Rep. By its Manager
... Plaintiff / Decree Holder

And:
MR. T.SARADA AND 6 OTHERS.
... Respondants / Judgement Debaters

JDR-3: Ambati Appa Rao, S/o Mallesu, Hindu, Aged 45 Years, E.No: 2234488, SGT, Working as G.P.S (T.W), School, Mettavalasa (V), Nr. Sunki, Pachipenta (M), Vizanagram-Dist, D.No:23, Main Road, Sanyasi Raju Peta. Potonithunivalasa, P.O Saluru, Vizianagaram-535591. Present Address: G.P.S(Primery School), Ramaswamy Valasa, Vallapuram (Post,) Saluru Mandalam, Parvathipuram Manyam/Old Viziangaram-Dist.
... Respondants / J.dr-3.

Please take Notices Under Order 21 Rule 48 Notice that the above E.P was filed Under Order 21 Rule 48 against 3rd Jdr the Honourble Court ordered to issue Rule 48 Notice in EP Under Order 21 Rule 48 as the above EP is Filed for Recovery of Rs.20,87,464/-(Reupees. Twenty Lakhs Eight Seven thousand Four hundred and Sixty Four Only) and the same is posted to: **27/12/2023** for your appearance in The Above Court Visakhapatnam. at **10:30 A.M.** If you fail to attend the Court on that day the matter will be heard and decided ex party.

(BY ORDER THE COURT)

P.MURALI GOPAL
Advocate for Decree Holder
Visakhapatnam. Visakhapatnam.
Dt : 07/12/2023